టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 12
సంచిక : 79
పేజీలు : 3
బుధవారం
05.11.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## సామినేని హంతకులను
# కాపాడే రీతిలో విచారణ

- **నిందితులను తేల్చటంలో సీపీ తాత్సారం**
- **సీపీఐ(ఎం) ప్రదర్శనలో పోతినేని, నున్నా**

**టీ మీడియా. నవంబర్ 4 ,ఖమ్మం ప్రతినిధి:**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని హత్యల పరంపర కేవలం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలోనే ఎందుకు కొనసాగుతోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు హత్య జరిగి ఐదురోజులు అవుతున్నా నిందితులను తేల్చటంలో పోలీసుశాఖ, సీపీ నిర్లక్ష్యం వహిస్తున్నాడని ధ్వజమెత్తారు. హంతకులను కాపాడే రీతిలో విచారణ సాగుతోందని ఆరోపించారు. నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది పెట్టే రీతిలో ఎంక్వైరీ ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రామారావు హత్యకేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ, ఖమ్మం రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక పాతబస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్డుమీదుగా జడ్పీ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యాదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్తో కలిసి పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు.ఓ మంచి విప్లవకారుడైన రామారావును అక్టోబర్ 31వ తేదీన హత్యచేశారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కొనసాగుతున్న హత్యల పరంపరలో భాగంగా కాంగ్రెస్ గూండాలు కుట్ర పన్ని హత్యచేశారన్నారు. ఈ హత్య జరిగె ఇప్పటికీ ఐదురోజులు అవుతోందని, ఘటన చోటుచేసుకోగానే పోలీసు క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు: వచ్చాయని, సీపీ సునీల్ దత్ వచ్చి కేసును వెంటనే ఛేదిస్తామన్నారు. ఈ కేసు విషయంలో పోలీసుశాఖ వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు.నిందితులు ఫలానా వాళ్లు... వాళ్లను పట్టుకుని శిక్షించండి' అని రామారావు భార్య స్వరాజ్యం స్వయంగా పిటీషన్ ఇచ్చారని తెలిపారు. రామారావు భార్య నిందితులు ఎవరని పేర్కొన్నారో.... వారందరూ గ్రామంలోనే ఉన్నారని చెప్పారు. కానీ పోలీసు విచారణ రామారావు కుటుంబంపై సాగుతోందా? లేక నేరస్తులను పట్టుకోవాలనే రీతిలో విచారణ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు ... జరుగుతున్న హత్యలకు.. భట్టి విక్రమార్క పవర్లోకి రావడానికి మధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. సీపీ సునీల్ దత్ దీనిని రాజకీయ హత్యగా పరిగణించడానికే సుముఖంగా లేరన్నారు. రాజకీయ హత్యగా పేర్కొనాలని ఎవరంటే.. వారిని ముద్దాయిగా చేస్తామని సీపీ హెచ్చరిస్తున్న తీరు అభ్యంతరకరం అన్నారు. హత్య జరిగి ఐదురోజులైంది... మీరూ వచ్చారు.. మీ కుక్కలు వచ్చాయి... మీ క్లూస్ టీంలు వచ్చాయి కదా..? ఏమి చేశారు ఇప్పటి వరకు... ఫలానా వాళ్లు ముద్దాయంటే వారిని అరెస్టు చేస్తామంటారా? అని నిలదీశారు. ' అధికార యంత్రాంగం ఉంది కదా... భట్టి విక్రమార్క ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు కదా.. ఆయన మధిరకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు కదా... అక్కడి విచారణ పద్ధతిలో ఎంక్వైరీ చేస్తాం... పోలీసు పద్ధతిలో కాకుండా కాంగ్రెస్ రీతిలో నిర్వహిస్తాం.. నేరాన్ని తెలుసుకునే పద్ధతిలో విచారణ చేయమని' సీపీ గారు చెప్పండని ప్రశ్నించారు. పోలీసువారు అలాగే విచారిస్తే ప్రజలే విచారిస్తారు... వారే దోషులను తేల్చుతారు... శిక్షిస్తారు... జాగ్రత్త అని హెచ్చరించారు. ఎందుకు మీరు విచారణను కాలేజీలు, స్కూళ్లు, ప్రిన్సిపాళ్లు, బంధువులు, రామారావు కుటుంబానికి ఎందుకు పరిమితం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, వన్దేన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హవేలీ, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్ మండలాల కార్యదర్శులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, దొంగల తిరుపతిరావు, ఎస్. నవీన్రెడ్డి, ఊరడి సుదర్శన్రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మీరాసాహెబ్, సంద్ర ప్రసాద్, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, బండారు రమేశ్, ఎంఏ జబ్బార్, తుమ్మా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
- **బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు**

**టీ మీడియా. నవంబర్ 4 , భద్రాద్రి కొత్తగూడెం:** జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మరియు సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో L1, L2, L3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు మరియు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్




మిగతా 3లో...



3లో...

## వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

## వంద శాతం ఉత్తీర్ణత

# లక్ష్యంగా పనిచేయాలి

### -ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**టీ మీడియా. నవంబర్ 4 ,ఖమ్మం:**జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలపనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులు, కెజిబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు.ఎఫ్.ఆర్.ఎస్, అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలకమని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన మేర అదనపు శిక్షణ అందించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని,



ప్రతి క్యాటగిరి లోని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ లో వంద శాతం నమోదయి, హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టాలని, గైర్హాజరవుతున్న విద్యార్థులను ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గల సమస్యలు గుర్తించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. యుడైస్ పోర్టల్ లో నమోదైన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మండలవారిగా, విద్యాసంస్థల వారిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం సమీక్ష చేసి, హాజరు శాతం 90 శాతానికి ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ సందర్భంగా హైస్కూల్ హెడ్ మాస్టర్ల హ్యాండ్ బుక్ ను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, కేజీబివి ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హత్యతోఉద్యమాలను ఆపలేరు

- సిపి కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- సిపిఐ(ఎం) జిల్లా నాయకులు మాదినేని రమేష్



**టీ మీడియా. నవంబర్ 4 ,కొణిజర్ల:** సిపిఐ(ఎం) జిల్లా నాయకులు మాదినేని రమేష్ ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ కామ్రేడ్ సామినేని రామారావు హత్యకు నిరసనగా కొణిజర్ల మండల కేంద్రంలో సిపిఐ(ఎం) పార్టీ నిరసన ర్యాలీ చేపట్టారు . ముందుగా సామినేని రామారావు చిత్రపటానికి కామ్రేడ్ మాదినేని రమేష్ సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది. కామ్రేడ్ సంక్రాంతి రామచంద్రయ్య భవన్ సిపిఐ (ఎం) కార్యాలయం నుండి బస్వాపురం రోడ్డు అంబేద్కర్ సెంటర్ వరకు సిపిఎం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్లో సభా కార్యక్రమం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ సామినేని రామారావు హత్యతో వారి ఆశయాన్ని గాని, ప్రజా ఉద్యమాలను గాని ఆపలేరని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామంలో సిపిఐ (ఎం) పార్టీ ప్రజాభిమానంతో విజయం సాధిస్తుందనే కుట్ర కోణంతోనే సామినేని రామారావును అడ్డు తొలగించుకుంటే ఈ గ్రామంలో మనకు ఎదురు ఉండదని ఉద్దేశంతో అక్కడ కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎమ్మెల్యే అండదండలతో సుపారీ ఇచ్చి హత్య చేసినటువంటి విషయం మనకు అందరికీ తెలిసిందేనని .హత్య జరిగి ఐదు రోజులు అవుతున్న అనుమానితుల పై కేసు పెట్టినప్పుడు వారిని అరెస్టు చేసి విచారించకుండా సామినేని రామారావు కుటుంబ సభ్యులను వేధించటం పోలీసులకు తగదు అని అన్నారు. కార్యక్రమంలో వైరా డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపునేని కృష్ణార్జునరావ్, బోయినపల్లి శ్రీనివాసరావు, తాత పద్మ, మహిళా సంఘం జిల్లా నాయకురాలు తాళ్లపల్లి విజయ,పార్టీ మండల నాయకులు షేక్ అఫ్జల్, కట్టా రాంబాబు,పగిడిపల్ల కాటయ్య,పుల్లూరి వెంకటేశ్వర్లు, మంగా చెన్నారావు, లింగాల చిన్న ధానయ్య, జోనబోయిన అంజయ్య, బుర్రి గోపయ్య, నామా వెంకటి, కల్వకొలను రామారావు, చల్లా నారాయణ, యాసా వెంకటేశ్వర్లు, చింతనిప్పు వెంకయ్య, బొడ్డుపల్లి వీరభద్రం, తేజావత్ హరిచంద్,షేక్ మహిబూబ్ ఆలీ, కొలుపుల సాంబయ్య, కావూరి సత్యనారాయణ, చెరుకుమల్లి పురుషోత్తం, చెరుకుమల్లి మోహన్ రావు, జట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 163

# రహదారి మూసివేత



**టీ మీడియా. నవంబర్ 4 ,ములుగు:**మల్లంపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి బ్రిడ్జి పనుల కారణంగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రహదారి తాత్కాలికంగా మూసివేయనున్నట్లు నేషనల్ హైవేస్ ఏఈ చైతన్య తెలిపారు. ములుగు నుండి హనుమకొండకు వెళ్లే భారీ వాహనాలు అబ్బాపూర్, చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా, హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు పరకాల, చిన్న వాహనాలు శ్రీనగర్ భూపాల్ నగర్ మీదుగా ములుగు వెళ్లాలని సూచించారు. వాహనదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిన్నింగ్ మిల్లులు

## యథావిధిగా కొనసాగించాలి

ఆదేశించారు.రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు.రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, మరియు జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు పశువులు మృతి

**టీ మీడియా. నవంబర్ 4 ,టేకులపల్లి :** టేకులపల్లి మండలం బోడు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో సమీప జామాయిల్ తోటలో మేత మేస్తున్న రెండు పశువులపై పిడుగు పడి రెండు పశు వులు అక్కడికక్కడే మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. బోడు గ్రామానికి చెందిన కేగర్ల నర్సయ్య, మాడే సంజీవకు చెందిన పశువులుగా గుర్తించారు.



## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

**టీ మీడియా. నవంబర్ 4 ,భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సీఐ వేధింపులు తాళలేక కిందిస్థాయి ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తగూడెం పట్టణంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ అఖిలను సీఐ జయశ్రీ వేధింపులకు గురి చేస్తుందని, వేధింపులు తాళలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సకాలంలో ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స అందించడంలో ప్రాణాపాయ పరిస్థితి తప్పింది. అనంతరం ఆమె కుటుంబీకులతో సీఐ తనను అంటరానివారిగా చూస్తున్నారని, తనతో మాట్లాడిన, తాను ఎవరితోనైనా మాట్లాడిన బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఆమె కుటుంబీకులు ధర్న నిర్వహించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### జిల్లా పశువైద్య అధికారి డా. వెంకటేశ్వర్లు.

**టీ మీడియా. నవంబర్ 4 ,మణుగూరు:** మండలంలోని రాయిగూడెం, సాంబయిగూడెం, పాత మణుగూరు గ్రామాలలో మంగళవారం మండల పశు వైద్య అధికారి డా. సరస్వతి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య అధికారి డా. వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విధిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని తద్వారా పశువులకు వ్యాధి సోకకుండా ఉంటుందని సూచించారు.గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైనదని, పశువులకు ఒకదాని నుండి మరొకదనికి సంక్రమిస్తుందన్నారు. వ్యాధి సోకకముందే టీకాలు వేయించి నివారణ చేపట్టలని, వ్యాధి సోకిన పశువులను ఇతర పశువుల నుండి దూరంగా ఉంచాలని లేనట్లయితే అన్ని పశువులకు వ్యాధి సోకి తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం పశువైద్య శాఖ ద్వారా ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకుని గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి తమ పశువులను వ్యాధి బారిన పడకుండా రక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రతాప్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ వీరభద్రం, రైతులు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మతులకు నేడు ఎమ్మెల్యే శంకుస్థాపన

**టీ మీడియా. నవంబర్ 4 ,పాలకుర్తి:**మొంథా తుఫానుతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని వల్మీడీ, ముత్తారం గ్రామాల మధ్య రోడ్డు భారీ వరదలకు కొట్టుకు పోవడంతో బ్రిడ్జి నిర్మాణంతోపాటు రోడ్డు మరమ్మతులకు మహర్దశ కలిగింది. ధ్వంసమైన రోడ్లకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నేడు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా పి ఆర్ డిఈ రామలింగేశ్వర చారి మాట్లాడుతూ భారీ వర్షానికి వల్మిడి, ముత్తారం గ్రామాల మధ్య బ్రిడ్జితోపాటు రోడ్డు ధ్వంసం కావడంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి 3 కోట్లతో బ్రిడ్జి తో పాటు రోడ్డు నిర్మాణ పనులకు సి ఆర్ ఆర్ నిదులను మంజూరు చేశారని తెలిపారు. భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వల్మిడి, ముత్తారం గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనదారులకు, ప్రయాణికులకు అంతరాయం కలగడంతో పాటు రాకపోకలకు ఇబ్బంది కలిగిందని తెలిపారు. రోడ్డు తాత్కాలిక మరమ్మత చర్యలు చేపట్టి రాకపోకలను పునరుద్ధరిస్తామని, ధ్వంసమైన రోడ్డు నిర్మాణ పనులను సరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు.

## కేసును నీరుగార్చే ప్రయత్నాలు

### తదనంతర పరిణామాలకు బాధ్యత పోలీసులదే

### సీపీఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు



**టీ మీడియా. నవంబర్ 4 ,చింతకాని:**మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు సామినేని రామారావుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హత్య చేయించారని తాము ఏనాడు అనలేదని, కానీ తమకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండ ఉందని కాంగ్రెస్ నాయకులే ప్రచారం చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. సామినేని రామారావు హత్యకు నిరసనగా మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. చింతకాని చివర నుంచి గ్రామ ప్రధాన వీధుల గుండా స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు నిరసన సాగింది. అక్కడ బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత నిరసన ప్రదర్శన స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది.చింతకాని బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ.. సామినేని రామారావు హత్య జరిగి నేటికీ ఐదు రోజులు అవుతున్నా.. పోలీసులు విచారణలో ఎటువంటి పురోగతి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పోలీసులకు రెండు మూడు రోజులు గడువు ఇస్తున్నాం.. ఈ గడువులో రామారావు హంతకులను అరెస్టు చేయకపోతే తదనంతరం జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయిను కలిసిన సింగరేణి జీఎం శ్రీనివాస్



**టీ మీడియా. నవంబర్ 4 ,సత్తుపల్లి :** కొత్తగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజరుగా బాధ్యతలు చింతల శ్రీనివాస్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా జీఎం శ్రీనివాస్ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో ముచ్చటించారు. సత్తుపల్లిలో నూతనంగా ఏర్పాటైన ఏరియాకు సహకారం అందించాలని ఈ సందర్భంగా జీఎం శ్రీనివాస్ ఎమ్మెల్యేను కోరారు. సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ జీఎం శ్రీనివాస్ ను కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జిఎం శ్రీనివాస్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు జేవీఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్, డీవైఎస్పీ రవికుమార్, సంక్షేమ అధికారి కె. దేవదాసు పాల్గొన్నారు.

# హత్య రాజకీయలపై కారేపల్లిలో నిరసన ర్యాలీ

### బీఆర్ఎస్ సంఘీభావం



**టీ మీడియా,నవంబర్ 04, సింగరేణి (కారేపల్లి)** :సీపీఐ(ఎం) ఉమ్మడి రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు రైతు సంఘం నాయకులు సామినేని రామారావు హత్యను నిరసిస్తూ కారేపల్లి లో సీపీఐ(ఎం) శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టారు. కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుండి ప్రదర్శనగా బస్టాండ్ సెంటర్ కు చేరుకోని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ లు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నియోజవర్గం మధిర హత్యా రాజకీయలకు వేదికగా నిలుస్తుందని విమర్శించారు. ఎందరో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ గుండాలు పొట్టపెట్టుకుంటున్నారన్నారు. ఆజాత శతృవు, ప్రజాసమస్యలపై నిరంతర పోరాడే సీపీఐ(ఎం) నేత సామినేని రామారావును కత్తులతో పొడిచి హత్య చేయటం దుర్మార్గమన్నారు. హత్య జరిగి ఐదు రోజులు గడిచినా నిందుతులను పట్టుకోక పోవటంతో ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. హత్యకు కారకులైన వారు గ్రామంలోనే తిరుగుతున్న అదుపులోకి తీసుకోకపోవడం కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు నిందితులను శిక్షించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, ముక్కా సీతారాములు, కరపటి రాంబాయమ్మ, మండల కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య, జీ. వెంకన్న, అజ్మీర శోభన్ బాబు, కల్తీ రామచంద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, తేజావత్ చందర్, కరకపల్లి రాయమల్లు, కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, కారేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు

# వేర్వేరు దొంగతనాలలో ఇరువురు అరెస్ట్

### - ఎస్.హెచ్.ఓ ఎస్సై యయాతి రాజు



**టీ మీడియా. నవంబర్ 4 ,అశ్వారావుపేట:**వేర్వేరు దొంగతనాలు లో ఇరువురిని అరెస్ట్ రిమాండ్ చేసినట్లు ఎస్.హెచ్.ఓ ఎస్ఐ టి.యయాతి రాజు మంగళవారం తెలిపారు. ద్విచక్రవాహనం దొంగ మండలంలోని అనంతారంలో ఇటీవల మధ్యాహ్నం సమయంలో ఇంటి బయట పార్కు చేసిన ద్విచక్రవాహనం ఒకటి చోరీ కి గురైంది.ఆ వాహన యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,విచారణ చేపట్టిన శిక్షణా ఎస్ఐ అఖిల నేతృత్వంలో సిబ్బంది మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనం అపహరించిన వ్యక్తి తారసపడ్డాడు.అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా అశ్వారావుపేట లోని వడ్డెర బజారు కు చెందిన రేపన నాగు గా ఋజువు అయింది.దీంతో అతన్ని అరెస్టు చేసి తదుపరి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచారు.మేకల దొంగ మేకల దొంగ ను ఒకరిని అరెస్ట్ చేసారు.మంగళవారం ఉదయం ఎస్.హెచ్.ఓ ఎస్సై టి.యయాతి రాజు నేతృత్వంలో పర్యవేక్షణలో సిబ్బందితో ఊట్లపల్లి సమీపంలో ప్రధాన రహదారిపై వాహన తనకి చేస్తుండగా అపరిచిత వ్యక్తి ఒకరు హీరో గ్లామర్ బైక్ పై ఒక మేకను తరలిస్తూ పోలీస్ సిబ్బంది చూసి ఆందోళన చెందుతూ పారిపోయే ప్రయత్నం చేసాడు. అనుమానం వచ్చి ఆ వ్యక్తిని ఆపి విచారించగా అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం కు చెందిన సున్నం నాగేంద్రబాబు తెలిపాడు.ఇతని తోపాటు మరికొంత మంది తో మండలంలోని పరిసర గ్రామాల్లో మేకల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడు.ప్రస్తుతం తన తన తీసుకొచ్చే మేకపోతు పాపిడి గూడెం లో చోరీ చేసినట్లు తెలిపాడు.ఇలా చోరీ కి పాల్పడిన జీవాలను మాంసం దుకాణం దారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నానని ఒప్పుకున్నాడు. పోలీసు పంచనామా నిర్వహించి అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. కాగా మిగతా నేరస్తులు పరారీలో ఉండగా, వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### సూర్యాపేట- తుంగతుర్తి

# రహదారి నిర్మాణం చేపట్టాలి



**టీ మీడియా. నవంబర్ 4 ,తుంగతుర్తి:** తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రం నుండి సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారి, కల్వర్టు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సూర్యాపేట- తుంగతుర్తి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి రెండేండ్లు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పాలకుల నిర్లక్ష్యంతో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం పూర్తిగా అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆరోపించారు. రహదారి నిర్మాణం కోసం రూ.6 కోట్లు డ్రా చేసుకుని, కేవలం మోరీలు వేసి వదిలేశారని ఆరోపించారు. అతి త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నాగరాజు, గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, యల్లబోయిన భిక్షం, సుధాకర్, సాయికృష్ణ, బండి నవీన్ పాల్గొన్నారు.